ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

సాధారణ పరిపాలన (అ.గో.-ఎఫ్) శాఖ – 01-04-2019 నుండి 31-03-2020 వరకు మరొక సంవత్సర కాలమునకు విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ ప్రధాన కార్యస్థానం కార్యాలయం మరియు 13 జిల్లా కార్యాలయాలలోని దర్యాప్తు అధికారులకు 66 ప్రైవేటు వాహనాలను అద్దెకు తీసుకొనే కాలపరిమితిని పునరుద్ధరణ (రెన్యువల్) చేయుటకు అనుమతి ఉత్తరువులు - జారీ చేయడమైనది.

సాధారణ పరిపాలన (అ.గో.ఎఫ్) శాఖ

జి.ఓ.ఆర్‌టి. సంఖ్య:546 **తేదీ :11-03-2019**

ఈ క్రింది వాటిని చదవండి:

1. జి.ఓ.ఎంఎస్.సంఖ్య 87, ఆర్థిక (హెచ్ఆర్.VI-టిఎఫ్ఆర్-Vఏ) శాఖ, తేదీ : 01-06-2017.
2. జి.ఓ. ఆర్‌టి. సంఖ్య 685, సాధారణ పరిపాలన (అ.గో.ఎఫ్) శాఖ, తేదీ : 23-03-2018.
3. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ అ.ని.శా. డైరెక్టర్ జనరల్ వారి లేఖ సంఖ్య 84/అ.ని.శా.-బి-5 /2018-2019, తేదీ : 08-02-2019.

ఉత్తరువు :

పై 2వ నిర్దేశంలో ప్రభుత్వం నిర్ధారించిన రేట్ల ప్రకారం 01-04-2018 నుండి మరొక సంవత్సర కాలమునకు విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ ప్రధాన కార్యస్థానం కార్యాలయం మరియు 13 జిల్లా కార్యాలయాల దర్యాప్తు అధికారులకు 66 ప్రైవేటు వాహనాలను అద్దెకు తీసుకొనే కాలపరిమితిని పునరుద్ధరణ (రెన్యువల్) చేయుటకు ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ వారికి అనుమతిని ఇవ్వడమైనది.

2. పై 3వ నిర్దేశంలో విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్, 31-03-2019 నాటికి అద్దెకు తీసుకున్న 66 ప్రైవేటు వాహనాల కాలపరిమితి గడువు పూర్తి కావస్తుందని, అందువల్ల, నిర్వహణాపరమైన ఉద్దేశాల నిమిత్తం అవినీతి నిరోధక శాఖ 13 జిల్లా కార్యాలయాలు మరియు ప్రధాన కార్యస్థానం కార్యాలయంలోని దర్యాప్తు అధికారులకు 01-04-2019 నుండి 31-03-2020 వరకు మరొక సంవత్సర కాలమునకు 66 ప్రైవేటు వాహనాలను అద్దెకు తీసుకొనే కాలపరిమితిని పునరుద్ధరణ (రెన్యువల్) చేయుటకు అనుమతించ వలసినదిగా ప్రతిపాదించినారు.

3. ఈ విషయాన్ని ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఖాతా పద్దు క్రింద 2019-20 బడ్జెటు కేటాయింపు నుండి ఈ వ్యయాన్ని షరతులకు లోబడి ఖర్చు పెట్టుకొనుటకు మరియు ప్రభుత్వం నిర్ధారించిన రేట్లతో 01-04-2019 నుండి మరొక సంవత్సర కాలమునకు అవినీతి నిరోధక శాఖ 13 జిల్లా కార్యాలయాలు మరియు విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ ప్రధాన కార్యస్థానం కార్యాలయంలోని దర్యాప్తు అధికారులకు 66 ప్రైవేటు వాహనాలను అద్దెకు తీసుకొనే కాలపరిమితిని పునరుద్ధరణ (రెన్యువల్) చేయుటకు ఇందుమూలంగా అనుమతి మంజూరు చేయడమైనది.

4. ఆర్థిక (ఎఫ్ఎంయు-జిఏడి-1) శాఖ వారి 25-02-2019 తేదీగల యు.ఓ.నోటు సంఖ్య: 36022/64/2018-ఎఫ్ఎంయు-జిఏడి-1 ద్వారా వారి సమ్మతితో ఈ ఉత్తరువును జారీ చేయడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది.)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి(రాజకీయ)

డైరెక్టరు జనరలు,

అవినీతి నిరోధక శాఖ,

ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారికి.

ప్రతులు :

అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి.

ఖజానా మరియు ఖాతాల శాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారికి.

వేతనాలు మరియు చెల్లింపుల అధికారి, ఆంధ్రప్రదేశ్, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారికి.

ఆర్థిక (ఎఫ్ఎంయు-జిఏడి-I) / (బడ్జెట్) శాఖ వారికి.

ఎస్.సి./ఎస్.ఎఫ్.

//ఉతర్వుల మేరకు జారీచేయడమైనది//

విభాగాధికారి(ఎస్.సి.)